


మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం | 30 | నవంబర్ | 2023 | పేజీలు : 5


# నేడు పోలింగ్

- ఖమ్మం జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 1216796 మంది ఓటర్లు
- పురుషులు 589165 మంది
- మహిళలు 627553 మంది
- ట్రాన్స్‌జెండర్లు 78 మంది
- 1456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

**ఖమ్మం, నవంబర్ 29(మనం బ్యూరో):** సాధారణ ఎన్నికల్లో భాగంగా నేడు పోలింగ్ జరుగనుంది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 1216796 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 589165 మంది, మహిళలు 627552 మంది, ట్రాన్స్‌జెండర్లు 78 మంది ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 966439 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 471745 మంది, మహిళలు 494650 మంది, ట్రాన్స్‌జెండర్లు 44 మంది ఉన్నారు. 1098 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నియోజకవర్గాలవారీగా ఓటర్లను పరిశీలిస్తే...

ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 322996 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 154978 మంది, మహిళలు 167969 మంది, ట్రాన్స్‌జెండర్లు 49 మంది ఉన్నారు. రఘునాథపాలెం మండలంలో 39822 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19029 మంది, మహిళలు 20789, ట్రాన్స్‌జెండర్లు నలుగురు ఉన్నారు. ఖమ్మం అర్బన్‌లో మొత్తం 283174 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 135949 మంది, మహిళలు 147180 మంది, ట్రాన్స్‌జెండర్లు 45 ఉన్నారు.



పాలేరు నియోజకవర్గంలో మొత్తం 236287 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 114134 మంది, మహిళలు 122148 మంది, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు ఉన్నారు. వీరిలో తిరుమలాయపాలెం మండలంలో 49603 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 24159 మంది, మహిళలు 25444 మంది ఉన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో మొత్తం 88511 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 42562 మంది, మహిళలు 45946 మంది, 2లో..

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 966439 మంది ఓటర్లు

- పురుషులు 471745 మంది
- మహిళలు 494650 మంది
- ట్రాన్స్‌జెండర్లు 44 మంది
- 1098 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

వివరాలు 4లో..

## ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్

**-ఖమ్మం, నవంబర్ 29(మనం బ్యూరో):** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, స్థానిక సెంట్ జోసెఫ్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ, వైరా సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన వైరా నియోజకవర్గ, మధిర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మధిర నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా



పాటించాలని తెలిపారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1456 పోలింగ్ కేంద్రాలలో 12 లక్షలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ 2లో..



## సజావుగా పోలింగ్ జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అల
- పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 1313 మంది పిఓలు, -1313 మంది ఏపిఓలు,
- 2626 మంది ఓపిఓలు,
- 306 మంది మైక్రో అబ్జర్వలు

3లో

# బాహాటపు పంపిణీ...

**ఓటుకు రూ 2 నుండి 3వేలు**
**నియోజకవర్గంలో పంపిణీ**
**రూ 100 కోట్ల పై మాటే**
**కీలక నేతల ఇళ్లకు జనం పరుగులు**



**పాల్వంచ, నవంబర్ 29 (మనం న్యూస్ ) :** కొత్తగూడెం నియోజకవర్గం లో ఓటుకు నోటు పంపిణీ షురూ అయ్యింది. ప్రధానంగా నియోజకవర్గం లో త్రిముఖ పోటీ నెలకొంది. ఇక్కడ బారాసా నుంచి వనమా వెంకటేశ్వర రావు, సీ పీ ఐ నుండి కాంగ్రెస్ మిత్రపక్షాల అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి జలగం వెంకటరావు లతో పాటు బహుజన సమాజ్ పార్టీ నుండి యర్రా కామేష్ లతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా మరికొందరు పోటీ లో వున్నారు. ప్రధానంగా ఇక్కడ కూనంనేని, జలగం, వనమా ల మధ్య త్రిముఖ పోటీ వుండే అవకాశం ఉంటుందనే ప్రచారం వుంది. ఇప్పటికే ప్రధాన పార్టీ ల అభ్యర్థులు గెలుపోటములపై ద్రుష్టి సారించారు. ఎలాగైనా గెలవాలన్న ఆకాంక్షతో ఓటర్ ను ప్రసన్నం చేసుకునేందుకు సిద్ధమయ్యారు.తాయిలాలు పంచేందుకు ద్వితీయ శ్రేణి కేడర్ ను రంగంలోకి దింపారు.గత రెండు రోజులుగా పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఓటుకు 2 వేల నుంచి రూ.3 వేలు గా నిర్ణయించి బాహాటపు పంపిణీ చేపట్టారు.గురువారం పోలింగ్ నేపథ్యంలో ఒక్కరోజే గడువు ఉండటంతో పంపిణీ ప్రక్రియ గుట్టు చప్పుడు కాకుండా సాగింది. కొన్నిచోట్ల తమకు నగదు ముట్టలేదని ఏకంగా ప్రధాన అభ్యర్థుల కార్యాలయాల ముందు గొడవకు దిగారు. మూడు ప్రధాన పార్టీలు కలిపి దాదాపు రూ100 కోట్ల పైచిలుకు ఇప్పటికే పంపిణీ చేసినట్లు అనధికార లెక్కలను బట్టి తెలుస్తుంది.

### ప్రహసనంగా పంపిణీ..

పాల్వంచ వ్యాప్తంగా పంపిణీ ప్రహసనంగా మారింది.కీలక నేతల ఇండ్లకు చేరిన నగదు పంపిణీ కొంత గందరగోళంగా మారింది. రెండు, మూడు రోజులుగా ద్వితీయ శ్రేణి కేడర్ నేత్రత్వంలో కొనసాగిన ఈ పంపిణీ.. బుధవారం దోబూచులాటకు దారి తీసింది. గురువారం పోలింగ్ నేపథ్యంలో డబ్బు పంచాలా, వద్దా అనే మీమాంస కీలకంగా కనిపించింది. ప్రధాన రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా లేని ఓటర్ కు నగదు పంపిణీ చేయలేదు. ఒకవేళ తమ అను యాయులకిచ్చినప్పటికీ అవి ఓటర్ దరి చేరలేదు. దీంతో అక్కడక్కడా కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల తమ పార్టీ వారు కాదనే నెపంతో పంపకం చేపట్టిన వారు పక్కకు పోవడం, నగదు పంపిణీ జరకపోవడం తో ప్రజలు దుమ్మెత్తి పోశారు.ఇప్పటివరకు చేపట్టిన ప్రచార పర్వం ఓ ఎత్తయితే పంపిణీ ప్రక్రియ లో తలెత్తిన విబేధాలు అభ్యర్థుల గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఓటర్ సానుభూతిని పొందెందుకు ప్రధాన పార్టీలు తహ తహ లాడుతున్నా.. డబ్బిచ్చినా కిందిస్థాయి కేడర్ పూర్తి స్థాయిలో నగదు పంపిణీ చేయక పోవడం ఆయా పార్టీలకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది.

# భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన సీపి

**ఖమ్మం, నవంబర్ 29(మనం బ్యూరో):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సెయింట్ జోసెఫ్ స్కూల్, ఖమ్మం రూరల్ మండలం శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీసెర్చ్ కాలేజ్ లో సిద్ధంగా వున్న జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు మధ్యప్రదేశ్ ,ఒరిస్సా రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కమిషనర్ మాట్లాడి...ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 390 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు చేపట్టారని, పోలింగ్ తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లు తమ ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్, పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ యొక్క 100 మీటర్ల వ్యాసార్థంలో గుమిగూడడం/వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడలన్నారు. పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ, మొబైల్ పార్టీ ఇంచార్జీ ,




క్యూఆర్టి/ఎస్ఎస్టి మొదలైన ముఖ్యమైన ఫోన్ నంబర్లను సిబ్బందికి ఇచ్చిన డ్యూటీ పాస్పోర్ట్ పొందుపరిచినట్లు తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మీ పరిధిలోని మొబైల్ పార్టీకి లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం తెలియజేయాలన్నారు. ఓటర్లను క్యూలైన్లో నిలబెట్టాలని, అగ్గిపెట్టెలు, యాసిడ్, సెల్ ఫోన్లు, ఇంక్ పెన్నులు, నీళ్ల సీసాలు, మారణాయుధాలు, తుపాకీలు మొదలైన నిషేధిత పదార్ధాలతో ఎవరినీ పోలింగ్ స్టేషన్లోకి అనుమతించవద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్లోకి ప్రవేశించకూడదన్నారు. 144 సెక్షన్ అమలులో వున్న నేపథ్యంలో గుంపులుగా వుండకుండా చూడాలన్నారు.




# నేడు పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)




ముగ్గురు ట్రాన్స్జెండర్లు ఉన్నారు. కూసుమంచి మండలంలో మొత్తం 49268 మంది ఓటర్లు ఉండగా పురుషులు 23924 మంది, మహిళలు 25343 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు. నేలకొండపల్లిలో 48905 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 23489 మంది, మహిళలు 25415 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు.

వ ు ది ర నియోజకవర్గంలో 221326 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 107111 మంది, మహిళలు 114206 మంది, ట్రాన్స్జెండర్లు 9 మంది ఉన్నారు. ముదిగొండ మండలంలో మొత్తం 48157 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 23197 మంది, మహిళలు 24958 మంది, ఇద్దరు ట్రాన్స్జెండర్లు ఉన్నారు. చింతకాని మండలంలో మొత్తం 41057 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19690 మంది, మహిళలు21367 మంది ఉన్నారు. బోనకల్ మండలంలో మొత్తం 35835 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 17483 మంది, మహిళలు 18351 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు. మధిర మండలంలో మొత్తం 56669 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 27330 మంది, మహిళలు 29334 మంది, ఐదుగురు ట్రాన్స్జెండర్లు ఉన్నారు. ఎర్రుపాలెం మండలంలో మొత్తం 39608 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19411 మంది, మహిళలు 20196 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు.

వైరా నియోజకవర్గంలో మొత్తం 193069 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 94057 మంది, మహిళలు 99005 మంది, ఏడుగురు ట్రాన్స్జెండర్లు ఉన్నారు. సింగరేణి మండలంలో మొత్తం 45011 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 22176 మంది, మహిళలు 22832 మంది, ముగ్గురు ట్రాన్స్జెండర్లు ఉన్నారు. జూలూరుపాడులో మొత్తం 27632 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 13614 మంది, మహిళలు 14018 మంది ఉన్నారు. ఏన్కూరు మండలంలో మొత్తం 27498 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 13249 మంది, మహిళలు 14248 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు. కొణిజర్లలో 48826 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 23798 మంది, మహిళలు 25027 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు. వైరా మండలంలో 44102 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 21220 మంది, మహిళలు 22880 మంది, ఇద్దరు ట్రాన్స్జెండర్లు ఉన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో మొత్తం 243118 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 118885 మంది, మహిళలు 124225 మంది, 8 మంది ట్రాన్స్జెండర్లు ఉన్నారు. తల్లాడ మండలంలో మొత్తం 45747 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 22529 మంది, మహిళలు 23217 మంది, ఒక ట్రాన్స్జెండర్ ఉన్నారు. కల్లూరు మండలంలో మొత్తం 53475 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 26193 మంది, మహిళలు 27282 మంది ఉన్నారు. పెనుబల్లి మండలంలో మొత్తం 43174 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు21148 మంది, మహిళలు 22026 మంది ఉన్నారు. సత్తుపల్లి మండలంలో 64259 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 30971 మంది, మహిళలు 33281 మంది, ఏడుగురు ట్రాన్స్జెండర్లు ఉన్నారు. వేంసూరు మండలంలో మొత్తం 36463 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 18044 మంది, మహిళలు 18419 మంది ఉన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పోలింగ్ జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 (మనం ప్రతినిధి) :** నేడు జరుగనున్న శాసనసభ ఎన్నికలు పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 5 నియోజకవర్గాల పరిధిలో 966439 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగానికి 1098 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైనందున పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ఓటర్లు సమయం ముగిసే వరకు వేచియుండ కుండా సకాంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని చెప్పారు. ఐదు నియోజవర్గాల పరిధిలో 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బంది బుధవారం మెటీరియల్తో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని



ఏర్పాట్లు చేశారని చెప్పారు. ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ముందస్తుగా మాక్పోలింగ్ నిర్వహిస్తారని చెప్పారు. ఏజంట్లు సమక్షంలో మాకోపోలింగ్ నిర్వహించిన తదుపరి 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సిసిటిలు, వెబ్కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. 750 వీల్ ఛైర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వృద్ధులు, బాలింతలు, దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటుతో పాటు సహాయకులను నియమించినట్లు



చెప్పారు. రిజర్వులో ఈవియం యంత్రాలు అందుబాటులో ఉంచామని, ఎక్కడైన సమస్య వస్తే తక్షణమే సెక్టార్ అధికారులు ఈవియం యంత్రాలు అందచేస్తారని చెప్పారు. ఈవియం యంత్రాలు పర్యవేక్షణకు ఈసిఐఎల్ నుండి 15 మంది ఇంజనీర్లు ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 1313 మంది పిఓలు, 1313 మంది ఏపిఓలు, 2626 మంది ఓపిఓలు, 306 మంది మైక్రో అబ్జర్వలు పాల్గొంటున్నట్లు చెప్పారు. 2398 బ్యాలెట్ యూనిట్లు, 1544 కంట్రోల్ యూనిట్లు, 1540 వివిప్యాట్లు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఓటర్లు



ఓటుహక్కు వినియోగానికి ఓటర్లు స్లిప్పుతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒకటి వెంట తెచ్చుకోవాలని చెప్పారు. ఓటుహక్కు వినియోగం రహస్యమని, బహిర్గం చేయరాదని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్లు, మంచినీళ్లు బాటిళ్లు, మారణాయుధాలతో వెళ్లడం నిషేదమని చెప్పారు. ఓటు వినియోగం సెల్ఫీలు తీయడం, ఫోటోలు తీయడం నేరమని చెప్పారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం తహసిల్దార్ దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలారా నన్ను గెలిపించండి

## ఐదేళ్లు సేవ చేసుకునే అవకాశం కల్పించండి

## మీడియాతో కందాల ఉపేందర్ రెడ్డి



**కూసుమంచి, నవంబర్ 29 ( మనం న్యూస్ ) :** దోస్త్... తొందరపాటులో పొరపాటు చేద్దామా..!! ఆలోచించండి ప్రజలారా , ప్రజలారా నన్ను గెలిపించండి, ఐదు సంవత్సరాలు ప్రజా సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించండి అని మీడియాతో పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు, ఆలోచనతో అండగా ఉండమని ప్రజలను కోరారు, ఆలోచన చేసే సమయం ఇది దోస్త్ లారా ఆలోచించి అత్యధిక ఓట్లు మెజార్టీ ఇవ్వండి అని కోరారు, మీరు వేసే ప్రతి ఒక్క ఓటు ఈ ఐదు సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది..! రేపటి నుంచి గెలిచిన అభ్యర్థి మనకు అందుబాటులో ఉంటాడా లేడా..? అందుబాటులో ఉంటే మనలాంటి సాధారణ మనుషులకు కలుస్తాడా,? మాట్లాడుతాడా?, ఏదైనా ఇబ్బంది ఉంటే ఆదుకుంటాడా..? అని ప్రజల్లో ఉన్న అనేక ప్రశ్నలకు సమాధానంగా నేను మీకు దగ్గర ఉండి అండగా ఉండి నిలిచినాను, నేను గెలిచిన దగ్గర నుండి ప్రజాసేవ చేస్తున్న క్రమంలో ఏ ఒక్క తప్పు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రజల్లో మమేకమై నడిచినాను, పరాయి పార్టీల వారి నమ్మశక్యంగా ని వాగ్దానాలను మాటలు నమ్మి మోసపోకండి, ఓటు వేస్తే రేపు నీకు సమస్య వచ్చినప్పుడు ఎవడు ఉంటాడు..? ఆలోచించండి ప్రజలారా, రేపు మీ ఇంట్లోనో పక్క ఇంట్లోనో తెలిసిన బంధువు బిడ్డలు పెద్ద చదువులకు ఇబ్బంది పడితే ఆదుకునే వారు ఉండాలిగా.! కొంచెం ఆలోచించు దోస్త్..!! పాలేరు నియోజ కవర్గంలో ప్రజల కష్టాలకు అండగా నిలిచేది ఒక కందాల మాత్రమే, కందాల పేరు చెప్తేనే కష్టాలకు భయం ప్రజలకి ధైర్యం ,ఇది గత ఐదు సంవత్సరాల నుండి ప్రజల మధ్య ఉండి ప్రూవ్ చేసుకున్నాను ప్రజలారా, అభ్యర్థి ఇక్కడ నిరుద్యోగులకు నేను ఉన్న అండగా అనాలి.. ఎక్కడో హైదరాబాద్ బెంగుళూరు ఢిల్లీలో ఉండే అభ్యర్థులు మనకొద్దు..!! గత ఐదు సంవత్సరాల మాదిరి గానే స్థానికంగా ఇక్కడే ఉంది , నిత్యం పేద ప్రజలకు సాధారణ జనాలకు అందుబాటులో ఉండాలి. సమస్య ఏదైనా క్యాంప్ ఆఫీస్ కి వెళ్తే తీరుతుంది అనే భరోసా మనకు ఉండాలి. ఇలా ఉండాలి అంటే అది మీ పాలేరు ముద్దు బిడ్డ కేవలం కందాళ ఉపేందర్ రెడ్డి తోనే సాధ్యం.. పేద ప్రజలకు గాని, సాధారణ ప్రజలకు గాని న్యాయం జరుగుతుంది..ఆలోచించు మేరా దోస్త్.. ఒక్క ఓటుతో ఐదు సంవత్సరాలు నిశ్చింతగా ఉండొచ్చు..నేను చేసిన ప్రతి సేవను గుర్తుపెట్టుకోండి, నేను చెప్పిన ప్రతి మాటను గుర్తుపెట్టుకోండి ,నా మీద పెట్టుకున్న ఏ ఒక్క ఆశను వదులుకోకండి ,నన్ను గెలిపించండి ఐదు సంవత్సరాలు సేవ చేసి అదృష్టాన్ని కల్పించండి అని కందాల ఉపేందర్ రెడ్డి ఓటర్లను కోరారు.

# సత్తుపల్లిలో ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ అశోక చక్రవర్తి

**సత్తుపల్లి, నవంబర్ 29 (మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ అశోక చక్రవర్తి తెలిపారు, సత్తుపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,43,118. గాను, పురుషులు 1.18 885, మహిళలు 1.24 225 ,ఇతరులు, 8 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు, ఇందుకుగాను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాంతాలు 162,లో పోలింగ్ కేంద్రాలు 292, లో ఎన్నికల సూక్ష్మ పరిశీలకులుగా 56 మంది ని నియమించినట్లు ఎన్నికల పర్యవేక్షణ కోసం 20 మందితో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు 27 రూట్లో 120 వాహనాలతో పాటు పోలీస్ భద్రత కోసం 584 మంది తోపాటు ఎన్నికల నిర్వహణ అధికారులు 1868 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, నియోజకవర్గ వ్యాప్తంగా 36 ప్రాంతాలలో 81 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు 5 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 100% వెబ్



కాస్టింగ్ జరుగుతుంది అని, కావున సత్తుపల్లి నియోజకవర్గ ఓటర్లు ఎటువంటి భయాందోళన లేకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు, పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు,...

## ఎన్నికలకు సర్వం సిద్ధం

**గుండాల, నవంబర్ 29 (మనం న్యూస్ ) :** 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం గుండాల మండలంలో ఎన్నికలు సజావుగా ఎ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మండలంలో 17 పోలి కేంద్రాలలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు అణువుగా అధికారులు సర్వం సిద్ధం చేశారు .పినపాక నియోజకవర్గం గుండాల మండల వ్యాప్తంగా 12656 మంది ఓటర్లు ఓటు హక్కు ను కల్గి ఉన్నారు. అందులో పురుషులు 6274 , స్త్రీలు 6382 మంది ఓటు హక్కును కలిగి ఉన్నారు. సమస్యాత్మక ప్రాంతం కావడంతో గుండాల మండల వ్యాప్తంగా ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గుండాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




## పినపాక సెగ్మెంట్ లో పోలింగ్ విధులకు గైరాజరైన ఉద్యోగుల సస్పెన్షన్

**భద్రాద్రి కొత్తగూడెం; నవంబర్ 29 (మనం ప్రతినిధి) :** పినపాక నియోజకవర్గంలో పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బంది విధులకు గైరాజరయినందున ఎన్నికల సంఘం నియమావళి మేరకు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. సస్పెన్షన్ సమయంలో కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని ఆదేశించారు. తొలగించిన వారిలో శ్యామల సత్తిబాబు, ఓపిఓ, వి కవిత, ఎస్జిటి, ఎంపీపీఎస్ గంగోలు, దుమ్ముగూడెం మండలం, ఏంజె రాణి, స్కూల్ అసిస్టెంట్, ఎంయుపిఎస్ సోముల గూడెం, పాల్వంచ మండలం, శర్మను విధుల నుండి తొలగించి నట్లు ఆయన చెప్పారు.




## మల్లేపల్లి సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

**కూసుమంచి, నవంబర్ 29 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలంలోని మల్లెపల్లి గ్రామంలో ,తెల్లమేకల కనకయ్య ఆధ్వర్యంలో , మల్లేపల్లి గ్రామ సర్పంచ్ పొట్ట పింజర నగేష్, భార్య కుమారి మరియు పలువురు తో కలిసి కాంగ్రెస్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో చేరినారు, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి శీనన్న, ఈ కార్యక్రమంలో గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు.




# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 966439 మంది ఓటర్లు

**-పురుషులు 471745 మంది**

**-మహిళలు 494650 మంది**

**-44 మంది ట్రాన్స్‌జెండర్లు**

**-1098 పోలింగ్ కేంద్రాలు**



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29(మనం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 966439 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 471745 మంది, మహిళలు 494650 మంది, ట్రాన్స్‌జెండర్లు 44 మంది ఉన్నారు. 1098 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పినపాక నియోజకవర్గంలో మొత్తం 198402 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 97821 మంది, మహిళలు 100577 మంది, నలుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఆళ్లపల్లి మండలంలో మొత్తం 8681 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 4372 మంది, మహిళలు 4309 మంది ఉన్నారు. అశ్వాపురంలో మొత్తం 32110 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 15661 మంది, మహిళలు 16449 మంది ఉన్నారు. బూర్గంపాడు మండలంలో 48645 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 23957 మంది, మహిళలు 24686 మంది, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. గుండాల మండలంలో మొత్తం 12656 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 6382 మంది, మహిళలు 6274 మంది ఉన్నారు. కరకగూడెం మండలంలో 12552 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 6291 మంది, మహిళలు 6261 మంది ఉన్నారు. మణుగూరు మండలంలో మొత్తం 57498 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 28356 మంది, మహిళలు 29140 మంది , ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. పినపాక మండలంలో మొత్తం 26260 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 12802, మహిళలు 13458 మంది ఉన్నారు.

ఇల్లందు నియోజకవర్గంలో మొత్తం 219569 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 107909 మంది, మహిళలు 111658 మంది, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. బయ్యారంలో 36985 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుసులు 18220 మంది, మహిళలు 18764 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. గార్ల మండలంలో 29745 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 14660 మంది, మహిళలు 15085 మంది ఉన్నారు. కామేపల్లి మండలంలో మొత్తం 34364 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 16962 మంది, మహిళలు 17402 మంది ఉన్నారు. టేకులపల్లిలో 39965 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19919 మంది, మహిళలు 20046 మంది ఉన్నారు. ఇల్లందు మండలంలో మొత్తం 78150 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 38148 మంది, మహిళలు 40361 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు.

కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 243846 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 118385 మంది, మహిళలు 125434 మంది, ట్రాన్స్‌జెండర్లు 27 మంది ఉన్నారు. చుంచుపల్లి మండలంలో మొత్తం 38934 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19031 మంది, మహిళలు 19897 మంది, ఆరుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. కొత్తగూడెంలో 63601 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుసులు 30412 మంది, మహిళలు 33171 మంది, 18 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. లక్ష్మీదేవిపల్లిలో 31028 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 15265 మంది, మహిళలు 15762 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. పాల్వంచలో 88453 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 42865 మంది, మహిళలు 45587 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. సుజాతనగర్ మండలంలో మొత్తం 21830 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 10812 మంది, మహిళలు 11017 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు.

అశ్వారావుపేట నియోజకవర్గంలో మొత్తం 155961 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 76193 మంది, మహిళలు 79761 మంది, ఏడుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో మొత్తం 16555 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 8231 మంది, మహిళలు 8324 మంది ఓటర్లు ఉన్నారు. అశ్వారావుపేట మండలంలో 45765 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 22287 మంది, మహిళలు 23473 మంది, ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. చంద్రుగొండ మండలంలో మొత్తం 23147 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 11431 మంది, మహిళలు 11715 మంది , ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. దమ్మపేట మండలంలో మొత్తం 43427 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 20918 మంది, మహిళలు 22508 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. ములకలపల్లిలో మొత్తం 27067 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 13326 మంది, మహిళలు 13741 మంది ఉన్నారు.

భద్రాచలం నియోజకవర్గంలో మొత్తం 148661 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 71437 మంది, మహిళలు 77220 మంది, నలుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. భద్రాచలం మండలంలో మొత్తం 39586 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 19130 మంది, మహిళలు 20454 మంది, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. చర్ల మండలంలో మొత్తం 31236 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 15093 మంది, మహిళలు 16142 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 34658 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 16522 మంది, మహిళలు 18136 మంది ఉన్నారు. వెంకటాపురం మండలంలో మొత్తం 24500 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 11603 మంది, మహిళలు 12896 మంది, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. వాజేడు మండలంలో మొత్తం 18681 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 9089 మంది, మహిళలు 9592 మంది ఓటర్లు ఉన్నారు.

# నేడు అసెంబ్లీ ఎన్నికలు

## మధిర నియోజకవర్గం 2,21,326 మంది ఓటర్లు



**మధిర, నవంబర్ 29 (మనం న్యూస్) :** నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ 119 స్థానాలకు ఎన్నికలు జరుగునున్నాయి. 119 స్థానాల్లో ఒకటైన మధిర నియోజకవర్గంలోని నియోజకవర్గ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సందర్భంలో ఎన్నికల కోసం మధిర నియోజకవర్గం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి బుధవారం తరలించబడింది. మొత్తం నియోజకవర్గం లోని 221326 అంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని వివిధ పార్టీల అభ్యర్థుల భవిష్యత్తును డిసెంబర్ 3 న తేల్చనున్నారు.

**పురుషులు 1,07,111,**

**మహిళలు -1,14,206**

**ట్రాన్స్ జెండర్స్ -9,**

నియోజకవర్గంలోని మండలాల వారీగా ఓట్ల సంఖ్య ఏవిధంగా ఉంది. ముదిగొండ మండలంలో మొత్తం ఓటర్లు -48,157, చింతకాని మండలంలో మొత్తం ఓటర్లు -41,059, బోనకల్ మండలంలో మొత్తం ఓటర్లు -35,835,మధిర మండలంలో మొత్తం ఓటర్లు -56,669, ఎర్రుపాలెం మండలంలో మొత్తం ఓటర్లు -39,608. ఈసారి -23,923 ఓట్లు పెరగగా యువత ఓట్లు -11.26% ఉన్నాయి. నియోజకవర్గంలోని మొత్తం పోలింగ్ కేంద్రాలు -268 ఉండగా వాటిలోని సమస్యాత్మకా 85 పోలింగ్ కేంద్రాలు గుర్తించిన అధికారులు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో 91.65% శాతంతో రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచింది మధిర. నేడు ఎంత శాతం పోలింగ్ అవుతుందో వేచి చూడాలి.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

**బాణాల శంకరాచారి**



**మధిర, నవంబర్ 29 (మనం న్యూస్) :** మధిర మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద అన్నదాన దాతలు దోసపాటి ప్రభాకర్ రావు వారి కుమారుడు విజయ్, పడిగల నాగార్జున, ప్రియాంక, వెంకటరమణ వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు, గృహప్రవేశం సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో దోసపాటి ప్రభాకర్ రావు, విజయ్, పడిగల నాగార్జున, ప్రియాంక, వెంకటరమణ, రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీను, కోన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ -56 క్రీడాకారులు, రంగస్థల నటులకు ఘన సన్మానం

**పాల్వంచ, నవంబర్ 29 (మనం న్యూస్ ):** ఈ నెల 24 నుంచి 26 వరకు ఎస్ ఎల్ బీ హెచ్ ఈ ఎస్ శ్రీశైలంలో నిర్వహించిన టీఎస్ జన్కో స్టేట్ ఇంటర్ ప్రాజెక్ట్ లో ప్రతిభ కనబర్చిన ఉమెన్ గేమ్స్, రంగస్థల కళాకారులను 5,6దశల చీఫ్ ఇంజినీర్ ఎమ్ ప్రభాకరరావు అభినందించారు. వివిధ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు అలాగే టోర్నమెంట్ ఛాంపియన్ షిప్ సాధించిన కేటీపీ ఎస్ 5, 6 దశల మహిళా క్రీడాకారులను మరియు కళాకారులను బుధవారం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ.. కేటీపీ ఎస్ క్రీడా, కళాకారులు భవిష్యత్ లో అత్యున్నతంగా రానించి సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.టోర్నమెంట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన మహిళా క్రీడాకారులు నాగ కల్యాణి, శ్రీవల్లి, పి పార్వతి, పి చిన్నారి, ఏ శ్రీలక్ష్మి, మహాలక్ష్మి లకు బహుమతి ప్రధానం చేసారు. అలాగే కళా కారులు వీరమొహన్, అరుణ్, కృష్ణ, రమేష్, నాగేశ్వర రావు లను అభినందించి, సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కేటీపీ ఎస్ -5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రసిడెంట్ మరియు చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు తో పాటు కేటీపీ ఎస్ -5, 6 దశల, ఎస్ ఈ (అడ్మిన్) వి వెంకటేశ్వర్లు, సీనియర్ అకౌంట్స్ అధికారి జార్జి,టి వీరాస్వామి, రాజు (నాని) , మేనేజర్ ధర్మ రాజు, వెల్ఫేర్ అధికారి బి రాధా కృష్ణ లు పాల్గొన్నారు.

# మధిర కు వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**మధిర, నవంబర్ 29 (మనం న్యూస్):** మధిర లోని ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని మర్యాదపూర్వకంగా కలిసి తన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి






## ఏజెన్సీ లో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

## సరిహద్దు ప్రాంతాల్లో భారీగా మోహరించిన పోలీసు బలగాలు

చర్ల, నవంబర్ 29 (మనం న్యూస్) : ప్రజలందరూనిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి అన్నారు. బుధవారం చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. నేడు జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.బుధవారం మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. పోలింగ్ జరిగే ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడం తో పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. మండల వ్యాప్తంగా 15 పోలింగ్ కేంద్రాలు సమస్య ఆత్మకంగా ఉండడంతో ఆ కేంద్రాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఓటర్లు సమయం ముగిసే వరకు వేచి ఉండకుండా సకాలంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. మద్యం నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభా పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాల ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలవేళ సోషల్ మీడియా వేదికగా వర్గాల మధ్య,వ్యక్తుల మధ్య అల్లర్లు సృష్టించే వారిపై, సోషల్ మీడియాలో శాంతిభద్రతలకు విభాగం కలిగించేలా పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక



నజర్ పెట్టామని తెలిపారు.

## మావోలు లారీని దగ్ధం చేసిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ...

చర్ల మండలం పూసుగుప్ప గ్రామ అటవీ ప్రాంతంలో మంగళవారం మావోయిస్టులు ధాన్యం లారీని దగ్ధం చేయటం జరిగింది.అట్టి ప్రదేశాన్ని బుధవారం జిల్లా ఎస్పీ వినీత్ జి, ఏఎస్పి పరితోష్ పంకజ్, ఓ ఎస్ డి సాయి మనోహర్ లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ జి మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల ప్రజలు నేడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు తమ ఓటు హక్కుని ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా నిర్భయంగా విని యోగించుకోవాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో మునుపెన్నడూ లేని విధంగా ఉంజూపల్లి, తిప్పాపురం గ్రామాల్లో నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఏజెన్సీ గ్రామ ప్రజలు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి, భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్, కొత్తగూడెం ఓ ఎస్ డి సాయి మనోహర్, చర్ల సీఐ బి రాజగోపాల్, ఎస్సైలు టి వి ఆర్ సూరి, ఆర్ నర్సిరెడ్డి, వెంకటప్పయ్యలు పాల్గొన్నారు

# న్యూడెమోక్రసీ కామ్రేడ్ అనసూర్యకు విప్లవ జోహారులు..

## న్యూడేమోక్రసి డివిజన్ కార్యదర్శి ఉడగుల లింగన్న

**దంతాలపల్లి, నవంబర్ 29 (మనం న్యూస్) :** మండలంలో పోట్లాడ క్రాస్ రోడ్ వద్ద బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొమ్మన బోయిన అనసూర్యకు తొర్రూర్ డివిజన్ కమిటీ సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనసూర్య విప్లవ జోహార్లు తెలియజేస్తూ సంతాప సభ నిర్వహించారు.కామ్రేడ్ బోమ్మనబోయిన అనసూర్య మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలుగా,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా విధులు నిర్వహిస్తున్న అనసూర్య గత కొద్దికాలం నుండి అనారోగ్యానికి గురై అనేక ఆసుపత్రిలో వైద్యం చేయించిన కోలుకోలేదు. బుధవారం హైదరాబాద్ లోని ఓ ప్రముఖ ఆస్పత్రిలో చివరి శ్వాస విడిచారు. కామ్రేడ్ అనసూర్య పేద కుటుంబంలో జన్మించి 2003 సంవత్సరం నుండి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తూ, న్యూ డెమోక్రసీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించే ఉద్యమంలో చెప్పుకోదగిన పాత్రను పోషించారు. ఉద్యమాలే ఊపిరిగా, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా, పాలకులకు వ్యతిరేకంగా, రాజీలేని పోరాటాన్ని నిర్వహించారు. అనేక ఉద్యమ పోరాటాలను నిర్వహించారు. మద్యపానా నిషేధానిపై మహిళలను ఐక్యం చేసి దండు కట్టి పోరాటం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషించడం జరిగింది కలువల, ఇనుగుర్తి, దనసరి తదితర గ్రామాల్లోని పేదలను ఐక్యం చేసి పోడు




భూములు నరికించారు. మహిళా సమస్యల పరిష్కారానికి, వారి హక్కులకై నినదించారు.సమాజంలో స్త్రీ పురుషుల సమానత్వంపై పోరాడారు. చావైనా బ్రతుకైనా గీత గీసి గెలిచి సవాలు చేసి న్యూ డెమోక్రసీ నిర్వహించిన పోరాటాలు రైతుకూలీ రాజ్యంపై రగుల జెండాలు ఎత్తిపోరాడారు. ఇలాంటి పోరాట యోధురాలు అనారోగ్యంతో అకాలంగా మరణించడం సిపిఐ ఎం ఎల్ ప్రజలకు, మహిళా ఉద్యమాలకు తీరని నష్టం జరిగిందని తెలియజేస్తూ, కామ్రేడ్ అనసూర్య కు ఘనంగా అరుణా అరుణ జోహార్లు తెలియజేస్తూ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సబ్ డివిజన్ కార్యదర్శి చిర్రా యాకన్నా తోపాటు ధనమ్మ, మమత, పద్మ, లలిత, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కేసీఆర్

## కాంగ్రెస్ సునామీలో కొట్టుకపోక తప్పదు

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సెట్ రామ్ నాయక్



**కూసుమంచి, నవంబర్ 29 ( మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయినా కానీ అసలు రేషన్ కార్డు ప్రజలకు ఇవ్వని చరిత్ర తెలంగాణ ప్రభుత్వం ది అని నేలకొండపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సేటు రామ్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ అన్నార, 10 యేండ్ల నుండి పెళ్లి అయ్యి,పిల్లలు అయిన ఎందుకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలే అని ప్రశ్నించారు, 400 లకు గ్యాస్ సిలిండర్ అన్న కేసీఆర్ ఈ పదేండ్ల లో ఎందుకు అమలు చేయలేదు, మొన్నటికి మొన్న వికలాంగుల పింక్షన్ ను 3016 నుండి 4016 చేసిన కేసీఆర్ ఎందుకు 6,016 రూపాయలు ఇవ్వలేదు...2 నెలల కే వికలాంగుల పై ఇంత ప్రేమ ఎందుకు పుట్టిందో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు, రైతు బంధు పెంచుతా అన్న కేసీఆర్ రైతులకు వచ్చే సబ్సిడీలు ఎందుకు తొలగించారు, 2018 మ్యానిఫెస్టోలో నిరుద్యోగ భృతి 3,016 రూ,,లు ఎక్కడికి పోయాయి . అని విమర్శించారు, 2014 లో దళిత ముఖ్యమంత్రి ఎటు పోయే కాపలా కుక్క ఎటు పోయే కేసీఆర్ కు పదవులు అక్కరకు లేవు అన్న మీరు ఇప్పుడు ఎవరు ఏలుతున్నరు అని ప్రశ్నించారు, దళితుల కు ఇస్తా అన్న మూడు ఎకరాలు ఎక్కడ అమలు అయ్యాయి అని అడిగారు, లక్ష రూపాయల రుణ మాఫీ అన్నారు..ఎంత మంది రైతులకు రుణ మాఫీ చేశారు దానికి సంబంధించి శ్వేత పత్రం విడుదల చేస్తారా అని సవాలు విసిరారు, కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తా అని 2014 లో నే హామీ ఇచ్చారు ఎంత మందికి మీరు రెగ్యులర్ చేశారు శ్వేత పత్రం విడుదల చేయగలరా అని ప్రశ్నించారు, కెసిఆర్ చెప్పిన ఏ మాటలు నమ్మటానికి ప్రజలు సిద్ధంగా లేరని, తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పాలనని, ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని, పాలేరు నియోజకవర్గం లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టిస్తున్నారని , రాబోయేది కాంగ్రెస్ పరిపాలన అని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ ,చైర్మన్ సెట్ రామ్ నాయక్ అన్నారు ,కనుక పాలేరు నియోజకవర్గ ప్రజలందరూ ,పొంగులేటి కి ఓట్లు వేసి, మీ అమూల్యమైన ఓటు విలువని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## --జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్,అర్.వి.కర్ణన్

నల్గొండ, నవంబర్ 29( మనం ప్రతినిధి )



నేడు జరుగనున్న శాసన సభ సాధారణ ఎన్నికల కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి. కర్ణన్ తెలిపారు.బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ జిల్లాలోని దేవరకొండ ,నాగార్జున సాగర్, మిర్యాలగూడ, దేవరకొండ, నల్గొండ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న పనుల గురించి డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరుగనున్న పోలింగ్ కు డిస్ట్రిబ్యూషన్ ఆండ్ రిసెప్షన్ సెంటర్ లలో ఈ.వి.యం.లు ,పోలింగ్ మెటీరియల్ పంపిణీ నిర్వహిస్తున్నట్లు,పోలీస్,సెక్టార్ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సాధారణ ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు,ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి ,ఓటర్ లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉన్నట్లు,5 గురి కి మించి గుమి కూడ వద్దని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం,పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా,ఎస్.పి.అపూర్వ రావు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్ పాటిల్ ,జె.శ్రీనివాస్,చెన్నయ్య,శ్రీరాములు, రవి ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు,